













ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని, బిషప్

గుడివాడటౌన్: పట్టణంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పాల్గొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల సీఎస్ఐ చర్చి కాంపౌండ్‌లో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఫంక్షన్ హాల్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. తొలుత చర్చిలో ప్రార్థనల అనంతరం పాలక మండలి సభ్యులు, సీఎస్ఐ బిషప్ రైట్ రెవ తంటిపూడి జార్జి కొర్నేలియస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు స్థానిక ఏలూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రైడ్‌వింగ్స్ హోటల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

10 మంది జూదరుల అరెస్ట్

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలం పుట్టగుంట గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు నందివాడ ఎస్ఐ కె.చిరంజీవి తెలిపారు. కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో తమ సిబ్బందితో దాడి చేసి 10 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.6,600 నగదు, మూడు కోళ్లు, 27 కత్తులు, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనపర్చుకున్నామని తెలిపారు. వీరిని సోమవారం కోర్టుకు హాజరుపరుస్తామన్నారు.

వేమన సాహిత్యం నిత్యసత్యం


వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సాహితీవేత్తలు

గుడివాడటౌన్: వేమన సాహిత్యం నిత్యసత్యమని తెలుగు విశ్రాంత ఉపాధ్యాయుడు వి.రాఘవాచార్యులు అన్నారు. సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో వేమన సాహిత్యం–సమాజంపై ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. తొలుత వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యం ఉన్నన్నాళ్ళు వేమన ప్రజల నాలుకలపై ఉంటారన్నారు. కులాల కుమ్ములాట్లతో కునారిల్లుతున్న ఆ రోజుల్లో ఆ నాటి సమాజాన్ని తన సాహిత్యంతో మేలుకొలిపిన దిశాలి వేమన అన్నారు. వై.కోటేశ్వరరావు, సాహితీ స్రవంతి గుడివాడ కార్యదర్శి జి.మాల్యాద్రి, సహాయ కార్యదర్శి ఎస్.శ్రీకుమార్, టి.నాగేశ్వరరావు, ఎ.వెంకటేశ్వరరావు, ఎస్వీ సుబ్రహ్మణ్యం, మురళీ కృష్ణారెడ్డి, ఎల్.సురేంద్ర పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన


పామర్రులో వైద్య సేవలు అందజేస్తున్న డాక్టర్

పామర్రు: వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శివాయలం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేషంగా స్పందన లభించింది. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చిన్నం ఆదినారాయణ, పిచ్చేశ్వరరావులు మాట్లాడుతూ.. శిబిరంలో గ్యాస్ట్రబుల్, అజీర్తి, కడుపు నొప్పి, మలబద్ధకం, జీర్ణకోశ వ్యాధులకు, చెవి ముక్కు గొంతు, సుగరు, బీపీ తదితర వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించారన్నారు. శిబిరంలో వైద్యులు సూరె పవన్‌కుమార్, మానస కాజ, సర్వ శరణ్ కుమార్ సంపనలు పాల్గొని 100 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు చేశారని చెప్పారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పరిశ వెంకట నాంచారయ్య, విజయదుర్గ పాలి క్లినిక్ అధినేత యండూరి వెంకట భవాని గుప్తా, సిబ్బంది సురేష్, గీత పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పేర్ని నాని

మచిలీపట్నంటౌన్: గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023వ సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక గోల్డ్ కన్వెన్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రత్నం, ఉపాధ్యక్షుడు కలపాల దినేష్‌తేజ, కోశాధికారి యడ్ల నాగరాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి విజయనాయక్, జిల్లా నాయకులు రఘు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఏఎస్ఐ శివనాగేశ్వరరావు మృతి

పెడన: పెడన పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బి. శివనాగేశ్వరరావు (53) ఆదివారం ఉదయం గుండె పోటుతో మృతిచెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సొంతూరు మచిలీపట్నం పరాసుపేటలోని అన్నదమ్ములున్న ప్రాంతంలో ఇంటి నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభించారు. ఇంటి నిర్మాణ పనులు చూస్తూ అన్నదమ్ముల వద్ద ఉన్న ఆయనకు ఆదివారం ఉదయం గుండె పోటు వచ్చింది. ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. దీంతో ఏఎస్ఐ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. శివనాగేశ్వరరావు మృతికి జిల్లా ఎస్పీ జాషువా, ఏఎస్పీ ఎన్. వెంకట రామాంజనేయులు, మచిలీపట్నం డీఎస్పీ మాసూంబాషా, పెడన సీఐ ఎస్. ప్రసన్న వీరయ్యగౌడ్, ఎస్ఐ రవిచంద్రకుమార్ తదితరులు సంతాపం తెలిపారు. ఆయన సేవలను అధికారులు కొనియాడారు.











సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

REAL ESTATE

FLAT FOR SALE

■ 2 BHK FLAT FOR SALE, Flat No: 501, Sri Sai Radha Residency, Manava Mandiram, Bhavani Puram, VJA. Cont: 9866844710.

PLOT FOR SALE

■ VJA-మైలవరం రోడ్డు నందు 15 ఎ॥ పెరిగిన శ్రీ గంధం మొక్కలతో 100, 200 చ॥గ॥ ప్లాట్స్ అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్ వారికి 8 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. సంప్ర. ✆ 83099 39009

■ కానూరు Shamrock ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర L.P. 41/84 నందు 665 చ.గ.ల లే-అవుట్ స్థలము అమ్మబడును. సంప్ర: ✆ 96188 96669, 81429 75999

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థల లో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర : ✆ 96590 57777

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనపురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

FUNCTION HALL

■ HOTEL KOSALA: మ్యారేజెస్, రిసెప్షన్స్, ఎంగేజ్‌మెంట్స్, పార్టీస్ మరియు బర్త్‌డే సెలబ్రేషన్స్ వంటి అన్ని ఫంక్షన్స్ కొరకు సరసమైన ధరలలో లభించును. February - 17, 18, 20, 23, 24 and 25, March: 1, 5, 8, 9, 10, 11, 15, 17, 23, 24 & 26. Contact: Eluru Road, Beside South India Shopping Mall. అప్సర థియేటర్ దగ్గర, విజయవాడ. ✆ 88855 32877

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 9603055647, 7995392747

WANTED

■ విజయవాడ దగ్గరలో కంకిపాడు నందు ప్రముఖ హోటల్‌లో పనిచేయడానికి అనుభవం కలిగిన హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. రూం + భోజనం ఫ్రీ. జీతం : 10 వేలు ✆ 99123 48183

■ విజయవాడ, గుణదల సెంటర్‌లోని టైల్స్ & శానిటరీ షోరూం నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను ✆ 97051 91517

■ VJA నందు కారు డ్రైవర్‌గా పనిచేయుటకు 50 సం॥లోపు వయస్సు కలిగి కనీసం 5 సం॥లు అనుభవంతో పాటు లైసెన్స్ కలిగినవారు సంప్రదించండి ✆ 77991 39999

■ బజాజ్ కస్టమర్ కేర్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ (M/F) కావలెను. గవర్నర్‌పేట ✆ 9440 990 908, 0866-2440984

■ యనమలకుదురు, రామవరప్పాడు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 hours duty. Salary : 12,000, Age : 50 below, 10వతరగతి పాస్ / ఫెయిల్ ✆ 97034 65118, 83098 07283

■ CRDA ఫ్లాట్స్ మార్కెట్ చేయుటకు మార్కెటింగ్ డైరెక్టర్స్, జీతం : 25,000/+ కమీషన్, డిజిటల్ యాడ్ ప్రమోటర్, రిసెప్షనిస్ట్ / టెలీకాలర్స్, సైట్ ఇన్‌ఛార్జ్, కాంటాక్ట్ లేడీ మార్కెటింగ్ టీమ్స్ కావలెను ✆ 98494 58515

■ విజయవాడ సిటీ, సింగ్‌నగర్ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. డ్యూటీ : 8, 12 గం॥ కలదు. అర్హత : 10th ఆపైన ✆ 92464 00592, 94402 29592

■ బజాజ్ ఫైనాన్స్‌లో ఉద్యోగ అవకాశం. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (ఇన్ స్టోర్ జాబ్) Q: డిగ్రీ (or) MBA. ✆ 91604 43399,89194 73736

■ Wanted Food Delivery Staff with Activa / Access kind of own scooter. Cont. Satya ✆ 88850 22933

■ ప్రముఖ హౌస్‌కీపింగ్ కంపెనీలో పని చేయుటకు హౌస్‌కీపింగ్ లేడీస్, బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 94185 74999, 96762 26663

■ సెక్యూరిటీ గార్డులు, 50 సం॥ లోపు మగ వారు కావలెను. 12 గం. డ్యూటీ, జీతం: 11,000/- విజయవాడలో మాత్రమే సంప్రదించండి. ✆ 92464 11140

■ సెగార్డ్స్ కావలెను (M) 8 గం. డ్యూటీ, జీ: 11 వేలు, 12 గం. డ్యూటీ, జీ: 15 వేలు ESI, PFతో VJAలో మాత్రమే. సె. ఫీల్డ్ ఆఫీసర్స్ (నాన్ లోకల్) సె. సూపర్‌వైజర్స్ (లోకల్) కావలెను. ✆ 86393 88373

■ పోరంకిలోని ప్రముఖ పబ్లికేషన్‌కు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ బుక్ వర్క్ చేయుటకు అనుభవం గల DTP ఆపరేటర్స్, స్కూల్ & కాలేజీలలో పనిచేసిన అనుభవం గల లేడీ కోఆర్డినేటర్స్ కావలెను. ✆ 7730073333

■ విజయవాడ సిటీలో డెమో స్టాల్స్‌లో Surya LED TV's ప్రమోటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ॥ 12-18K+TA +రూమ్ ఫ్రీ. ✆ 98480 56575

■ మా కంపెనీలో ఇంటివద్ద నుండి P/F టైం వర్క్ చేయుటకు 40 మంది విద్యార్థులు, నిరుద్యోగులు, గృహిణులు కావలెను. P/T 10K, F/T 20K సంపాదించే అవకాశం. ✆ 80962 60186

■ క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పనిచేయుటకు 10th ఆపై చదివినవారు 30 సం॥లోపు గల మేల్ అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెం. నందు సంప్రదించగలరు. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. ✆ 81798 68999

■ సర్వే చేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. అర్హత : 10th to డిగ్రీ, రూం+ ఫుడ్ +TA ఫ్రీ, జీతం : 10K-15K, ఇది కన్సల్టెన్సీ కాదు. సంప్ర: 99899 84872

■ Jai Kamtanath & Company Toll Plaza Agency (AP & TS) Requires. Sr. Acc, Accountant, IT Technician Q: M.Com, D.EEE, B.Tech, Freshers ✆ 6369030335

■ Fresher/ Experienced Wanted: 1. Block Chain, IOT, AI, Data Science, Cloud Computing Developer, 2.Web Developers, 3.Testers Clients: Central Govt. Project, Amazon, University Sly: 3-8 Lakh & Per Annum. Vidya Technos, 2nd Floor, Swetcha Plaza, opp: Trendset Mall, Benz Circle, Vijayawada. ✆ 9542641946, info@vidyatechnos.com

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రసులు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ Wanted Counsellor, Vice Principal, Class Incharges, Marketing Team Leaders. Salary: 10000/- to 18000/-. Qualification: Any Degree. Job Location: Vijayawada. Contact Numbers: 8978480388, 8978180832

■ విజయవాడ, సున్న ప్రక్కన నూరంపల్లి పరిసర ప్రాంతంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచిజీతం. సంప్ర: 91004 50245, 73862 85004

■ Financial Company Wants to Team Leaders, Field Collection Executives and Lady Telecallers in Vijayawada. Salary+ Incentives.Cont:8977575555,9032231756

■ ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ మరియు ఫైనాన్స్ అండ్ చిట్ ఫండ్ కంపెనీ లో అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, రికవరీ ఏజెంట్స్ కావలెను. జీతం: 22000/- ఆ పైన, రూము+ భోజనం ఫ్రీ. ఫోన్ : 9885784184

■ Wanted Residential (F) Asst. Manager to look after girl children Q:Degree, Slry + Food+Accommodation Child haven International Hyd. 7396072695, 9553248717

■ త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనడానికి వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీ:20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు వెలిబుచ్చే క్లెయిమ్స్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పిల్లల ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు

కైకలూరు(కలిదిండి): పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఏ మాత్రం అశ్రద్ధ చేయవద్దని గుడివాడ ఉమా పిల్లల వైద్యశాల డాక్టర్ పిన్నమనేని రామకృష్ణ ప్రసాద్ చెప్పారు. కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిన్నమనేని కోటేశ్వరరావు, ఎడ్యుకేషనల్, మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లల ఉచిత ఆరోగ్య శిబిరం ఆదివారం జరిగింది. విజయవాడకు చెందిన అంకుర, రెయిన్‌బో ఆస్పత్రుల డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు. 510 మంది చిన్నారులకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ముదినేపల్లి రూరల్: కుల మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. మండలంలోని పెదగొన్నూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాలు ఓటమి భయంతో ప్రభుత్వంపై అసత్య ఆరోపణలకు దిగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి కువిమర్శలకు రాబోయే ఎన్నికల్లో మహిళలు, రైతులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు రాచూరి రాధ, చొప్పర్ల సునీత, సర్పంచ్ తాడంకి శిరీష, ఎంపీటీసీ సభ్యుడు తుమ్మలచర్ల ఏసుబాబు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


పెదగొన్నూరులో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

జగనన్నను మరోసారి సీఎం చేయాలి

మండవల్లి: జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై భారీ మెజార్టీతో అధిష్టింపజేయడానికి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో మండలంలోని గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు ఆదివారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా వలంటీర్లు పని చేస్తున్నారన్నారు. గృహ సారథులు వారికి కేటాయించిన కుటుంబాల్లో పార్టీ ఇచ్చిన ప్రణాళిక ప్రకారం పనిచేసుకుంటూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ అగస్తి ఆదివిష్ణు, బీసీ సెల్ నాయకులు చేబోయిన వీర్రాజు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, కో–ఆప్షన్ సభ్యుడు దత్తాడ డేవిడ్, సర్పంచ్‌లు, నాయకులు గుడివాడ తమ్మిస్వామి, ముంగర మల్లికార్జునరావు, బలే నాగరాజు, తలారి అన్నెబాబు, బలే విష్ణు, బొబ్బిలి రత్తయ్యనాయుడు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

ముదినేపల్లి రూరల్: ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం చేయాలన్నదే సీఎం జగనన్న ఆశయమని వైఎస్సార్ సీపీ నేతలు దూలం ఆదివినయ్‌కుమార్, ఫణిశ్యామ్ అన్నారు. సింగరాయపాలెం జగనన్న కాలనీలో వెత్సా శేఖర్ అనే లబ్ధిదారుడి గృహప్రవేశ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రామరాజు, పృథ్వీ, నాయకులు పాల్గొన్నారు.